# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 24-01-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో ఈ రోజు సమావేశమయ్యారు.**

**2. రాజధాని అమరావతి నిర్మాణం మూడేళ్లలో పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.**

**3. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు**

**4. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.**

**5. రాష్ట్రంలో చేపట్టిన భూముల రీ సర్వేలో సందేహాల నివృత్తి కోసంహెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని భూ రికార్డుల శాఖ తెలిపింది.**

==========================

దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి ఆర్థిక సహకారం, బడ్జెట్ లో కేటాయింపులు, విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధులు వంటి అంశాలను చర్చించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ తో చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా సమావేశమవుతారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషీలనూ కలిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

-------------------------

రాజధాని అమరావతి నిర్మాణం మూడేళ్లలో పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. అమరావతిలోని రాజధాని ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనాలను మంత్రి ఈ రోజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రాజధానిలో విద్యుత్ లైన్ లు,డ్రైనేజీలు,తాగు నీటి వ్యవస్థలన్నీ భూగర్భంలో ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. ఇప్పటివరకు 40 పనులకు టెండర్లు పిలిచామన్నారు. జనవరి నెలాఖరుకు ఈ ప్రక్రియను పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో రాజధాని పనులు ప్రారంభిస్తామని మంత్రి వివరించారు.

-------------------------

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. బాపట్ల జిల్లాలో పర్యటిస్తున్న ఆయన ఈ రోజు చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కోస్టల్ మానిటరింగ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, చీరాల, వేటపాలెం మండలాలలోని సముద్ర తీర ప్రాంతాల్లో నేరనియంత్రణ కోసం 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. నేరాల నియంత్రణకు పోలీసు శాఖలో నూతన సాంకేతికతను ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్రంలోని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆధునీకరణ చర్యల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన మౌలిక సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ (30 సెకన్లు)

---------------------------

ప్రధానమంత్రి జన్మన్ పథకంలో భాగంగా గిరిజన ఆవాస ప్రాంతాల్లో 2024-25 సంవత్సరానికి 275.07 కోట్ల రూపాయలతో 76 రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్రప్రభుత్వం పరిపాలన అనుమతులిచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడ్డతీగల, అరకులోయ, చింతపల్లి, చింతూరు, డుంబ్రిగుడ, జి.మాడుగుల, జీకే వీధి, హుకుంపేట, కొయ్యూరు, కూనవరం, ముంచింగిపుట్టు, పెదబయలు, వై.రామవరం మండలాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులిచ్చింది. అలాగే ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లో రెండు, కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో మరో మూడు రహదారి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

---------------------------

ఒంగోలు విమానాశ్రయం నిర్మాణానికి భూ సేకరణ జరుగుతోందని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఒంగోలు సమీపంలోని ఆలూరు – అల్లూరు మధ్య విమానాశ్రయ నిర్మాణానికి సేకరించిన భూములను అధికారులు, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణం ద్వారా గ్రానైట్, ఆక్వా రంగాలకు మరింత ప్రయోజనం కలుగుతుందని తెలియజేస్తూ.

వాయిస్ (32 సెకన్లు)

---------------------------

రాష్ట్రంలో చేపట్టిన భూముల రీ సర్వేలో వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్ లైన్ ఏర్పాటుచేసినట్లు భూ రికార్డుల శాఖ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భూ యజమానులతో పాటు రెవెన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది సైతం కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు 8143679222 నంబరును సంప్రదించవచ్చని సూచించారు. యజమానుల సమక్షంలోనే భూములను రీ

సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినందున నూతన విధానాలను అమలుచేస్తున్నామని తెలిపారు. అధికారులు నిర్ధారించిన కొలతలపై పునః సమీక్ష చేసుకునేందుకు ప్రభుత్వం అందరికీ అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

---------------------------

జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లాలో ర్యాలీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి మాట్లాడుతూ,

వాయిస్ 29 సెకన్లు

---------------------------

పరీక్షలు విద్యాభ్యాసంలో భాగమనే స్ఫూర్తిని పరీక్షా పే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులలో కలిగిస్తున్నారని కృష్ణపట్నం నౌకాశ్రయం కస్టమ్స్ ఉప కమీషనర్ క్రిష్ణేతు అన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కొత్తూరు పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో పరీక్షా పే చర్చాతో పాటు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణేతు మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల కోసం కాకుండా తాము అభ్యాసం చేసే అంశంపై అసక్తిని పెంచుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. ఈ దిశగా విద్యాసంస్థలు ఇందుకు అవకాశం కల్పించాలని సూచించారు.

---------------------------

కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న వికసిత భారత్, రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో 20 సూత్రాల కార్యక్రమం భాగస్వామ్యమవుతుందని ఆ పథకం చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. కర్నూలులో పలు కేంద్రప్రభుత్వ పథకాల అమలుపై ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. అనంతరం దినకర్ పాత్రికేయులతో మాట్లాడుతూ

వాయిస్ 30 సెకన్లు

---------------------------

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రైల్వేస్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సుమారు 2వందల 71 కోట్ల రూపాయలు కేటాయించిందని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు ప్రకటించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా 250 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు.

====================